TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation


ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 93 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, మార్చి 04, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# రా..కదిలిరా సభతో తెదేపా-జనసేన పార్టీల్లో జోష్

**దాచేపల్లి, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

పల్నాడు జిల్లా దాచేపల్లిలో నిర్వహించిన రా..కదిలిరా సభ తెదేపా-జనసేన పార్టీల్లో జోష్ నింపింది. రెండుపార్టీల కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. తెదేపా అధినేత చంద్రబాబు ప్రసంగానికి పెద్దఎత్తున కార్యకర్తలు స్పందించారు. పల్నాడు జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ప్రజలను పీల్చిపిప్పి చేస్తూ ఏడిపిస్తున్నారని బాబు విమర్శించారు. పల్నాడు జిల్లాను కరవు జిల్లాగా మార్చారని, తాము అధికారంలోకి వస్తే ఆగిన ప్రాజెక్టులన్ని పూర్తి చేసి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. పల్నాడుకు వైకాపా పాలనలో నీళ్లు ఇచ్చారా.. పనులు ఏమైనా చేశారా... పరిశ్రమలు తెచ్చారా... ఒక్క ఎత్తిపోతల పథకం పూర్తి చేశారా? అని ప్రశ్నించారు. తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక వరికపూడిశెల పూర్తిచేస్తాం. జగన్ డ్రామాలు ఇక సాగవు. గురజాల నియోజకవర్గంలో 11 మంది తెదేపా కార్యకర్తలను చంపితే యరపతినేని



పడిన ఆవేదన, బాధ నా కళ్ల ముందే ఉంది. కార్యకర్తల్ని కాపాడుకోవడానికి ఎన్నో త్యాగాలు చేశారు. మాచర్లలో వైకాపా అరాచకాలను బ్రహ్మారెడ్డి పులిలా అడ్డుకున్నారు. యరపతినేని, బ్రహ్మారెడ్డిని మరిచిపోలేను. పల్నాటి బ్రహ్మనాయుడు వీరత్వాన్ని గుర్తుకు తెచ్చుకోండి. పల్నాడులో పారాల్సింది రక్తం కాదు.. నీళ్లు. పల్నాట నీళ్లు పారించి మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. తెదేపా నాయకులు దేవినేని ఉమ, ఆలపాటి రాజా, గొట్టిపాటి రవికుమార్, నన్నపనేని రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజులు ... 12 రాష్ట్రాలు... మోదీ సుడిగాలి పర్యటన



**దిల్లీ, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రావడానికి ముందే పలు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటనలకు షెడ్యూల్ ఖరారైంది. వచ్చే పది రోజుల్లో తెలంగాణతో పాటు మొత్తం 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఏప్రిల్–మే నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అభివృద్ధి, సంక్షేమ అజెండాపై దృష్టిసారించిన ప్రధాని.. దేశంలోని పలు రాష్ట్రాల్లో రూ.లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, బిహార్, జమ్మూకశ్మీర్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, దిల్లీల్లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మార్చి 4న (సోమవారం) తెలంగాణలోని ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని.. ఆ తర్వాత తమిళనాడులోని కల్పకమ్‌లో భారతీయ నభికియా విద్యుత్ నిగం లిమిటెడ్‌ను సందర్శించనున్నారు. ఆదిలాబాద్, చెన్నైలలో బహిరంగ సభల్లో మాట్లాడతారని అధికారులు తెలిపారు. మళ్లీ మార్చి 5న ప్రధాని మోదీ తెలంగాణలోని సంగారెడ్డిలో పలు ప్రాజెక్టులను ప్రారంభించి సభలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఒడిశాకు వెళ్తారు. అక్కడ చండీఖోలేలో బహిరంగ సభలో ప్రసంగించి మార్చి 6న కోల్‌కతాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. బరాసత్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం అక్కడి నుంచి బిహార్‌కు వెళ్లి బెట్టియాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని అధికారులు తెలిపారు. మార్చి 7న జమ్మూకశ్మీర్‌లో పర్యటించి సాయంత్రం తిరిగి దిల్లీకి చేరుకొని ఓ మీడియా ఈవెంట్‌లో పాల్గొననున్నారు. మార్చి 8న దిల్లీలో తొలిసారి జరిగే నేషనల్ క్రియేటర్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొని అదే రోజు సాయంత్రం అస్సాం వెళ్తారు. అస్సాంలోని జోర్హాట్‌లో లెజెండరీ అహోం ఆర్మీ కమాండర్ లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత, జోర్హాట్‌లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమెంగ్‌లో సెలా టన్నెల్‌ను ప్రారంభించిన తర్వాత ఇటానగర్‌లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. మార్చి 10న ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ.. అజంగఢ్‌లో పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారని అధికారులు తెలిపారు. ఆ మరుసటి రోజు దిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హరియాణా సెక్షన్‌ను ప్రధాని ప్రారంభిస్తారు. అదేరోజు సాయంత్రం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మార్చి 12న గుజరాత్‌లోని సబర్మతి, రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లలో పలు కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. మార్చి 13న గుజరాత్, అస్సాంలో మూడు ముఖ్యమైన సెమీకండక్టర్ల ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేస్తారు.


# పరిచయం లేని మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపే : కలకత్తా హైకోర్టు

**కోల్‌కతా, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

పరిచయం లేని మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపేనని కలకత్తా హైకోర్టు స్పష్టం చేసింది. అలా పిలిచిన వ్యక్తులను ఐపీసీ 354ఏ, 509 సెక్షన్ల కింద నేరస్థులుగా పరిగణించవచ్చని తెలిపింది. ఈ మేరకు పోర్టు బ్లెయిర్‌లోని హైకోర్టు బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ జై సేన్‌గుప్తా తీర్పు వెలువరించారు. గతేడాది అండమాన్ నికోబార్‌లోని మాయాబందర్ ప్రాంతంలో దుర్గా పూజ సందర్భంగా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఉన్న ఒక మహిళా కానిస్టేబుల్‌తో జనక్ రామ్ అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఉన్న అతను.. ఆమెను డార్లింగ్ అని పిలవడంతోపాటు 'చలాన్ ఇవ్వడానికి వచ్చావా' అంటూ దూషించాడు. అతడిపై మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన నార్త్ – మిడిల్ అండమాన్ ఫస్ట్‌క్లాస్ కోర్టు అతడిని దోషిగా తేల్చింది. మూడు నెలల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ తీర్పును అడిషనల్ సెషన్స్ కోర్టులో అతడు సవాల్ చేయగా.. దాన్ని తిరస్కరించారు. అనంతరం కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ జై సేన్‌గుప్తా ధర్మాసనం ఫస్ట్‌క్లాస్ కోర్టు తీర్పును సమర్థించడంతోపాటు.. డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపేనని స్పష్టం చేసింది.





తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## సేవా పథకం ప్రత్యేక శిబిరం



**కర్నూలు, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

కర్నూల్ సెయింట్ జోసెఫ్ డిగ్రీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో పడిదంపాడు గ్రామంలో జరుగుతున్న ఎన్.ఎస్.ఎస్ వాలెంటర్స్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ స్వప్న రాణి నర్స్, శాంతి, వెంకటరత్నమ్మ, లక్ష్మి, ఆ గ్రామంలో ఉన్న ప్రజలకు హెల్త్ చెకప్ చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.శ్రావణి మాట్లాడుతూ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. సిస్టర్ పౌలిన్ నుసి సహకారంతో ప్రత్యేక శిబిరం విజయవంతంగా చేస్తున్నామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో మొత్తం 150 మంది విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జొన్న రైతులకు ఇబ్బందులు పెట్టొద్దు

- అన్ లోడింగ్ చేసి ఆదుకోండి
- రోడ్లపై వందల లారీలు
- జాయింట్ కలెక్టర్,మేనేజర్ దృష్టికి సమస్య..





**నంద్యాల, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

నియోజకవర్గంలోనీ జొన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని సెంట్రల్ వేర్ హౌస్ మేనేజర్, జాయింట్ కలెక్టర్ కు రైతుల సమస్యలు వారి దృష్టికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీసుకొచ్చారు.రైల్వే స్టేషన్ సమీపంలో లో ఉన్న సెంట్రల్ వేర్ హౌస్ మేనేజర్, జాయింట్ కలెక్టర్ తో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జొన్న రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు తాము పండించ జొన్న లను సెంట్రల్ వేర్ హౌసింగ్ కు తీసుకొచ్చారు.కొన్ని చిన్న సమస్యల వల్ల రైతులు తెచ్చిన జొన్నలను అన్ లోడింగ్ లో ఆలస్యం కావడంతో వందల లారీలు రోడ్డుపై ఉన్నాయన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు.

## పోలియోపై విజయాన్ని సాధిద్దాం...

- నిండు జీవితానికి రెండు చుక్కలు వేయిద్దాం..

**దేవనకొండ, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా కుంకనూరు గ్రామంలో మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సున్నా నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మార్చి 3న ఉదయం 6 గంటలకు బస్టాండ్ ఆవరణంలోనూ మరియు సచివాలయ కేంద్ర ఆవరణంలోనూ మరియు విలేజ్ క్లినిక్ సెంటర్ దగ్గర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఏఎన్ఎం సరస్వతి మరియు కరిష్మా మరియు ఆశ వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రతి 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు కంపల్సరిగా పోలియో చుక్కలు వేయించాలని మరియు తమ పిల్లలు పోలియో బారిన పడకూడదని రెండు పోలియో చుక్కలు వేయించాలని ఈ పోలియో చుక్కలే నిండు జీవితాన్ని నిలుపుతాయని పోలియోను నిర్మూలన చేయాలని మరియు పోలియోపై విజయం సాధించాలని తెలియజయడం జరిగినది.



# పిల్లల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి






- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

**కర్నూలు, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

జిల్లాలో జీరో నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు జిల్లా కలెక్టర్ పల్స్‌పోలియో చుక్కల వేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. 5 సం.లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని అది మనందరి బాధ్యత అని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో నూరుశాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలో 3,48,071 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలకు 1600 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , అదే విధంగా ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుట కొరకు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 52 కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలియచేసారు. ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతుల గుడారాలు వంటి హై రిస్క్ ప్రాంతాలలో ఉన్న 5సం లోపు పిల్లలకు పోలిచుక్కలు వేయుటకు 63 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయుదురని తెలిపారు. ఏదేనీ కారణం చేత పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు ఈనెల 4, 5 మరియు 6 వ తేదీలలో ఇంటింటికీ వైద్య బృందాలు తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ రవీంద్రా రెడ్డి,డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య,డీఐఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్,డీఈఓ శామ్యూల్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెవిఎస్ హాస్పిటల్‌ను వెంటనే సీజ్ చేయండి- తెలుగు విజయ్ కుమార్





**డోన్, మార్చ్ 03 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్ పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ అయినా కేవీఎస్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ మహిళా కాంగ్రెస్ నాయకులు షాహిన్ డిమాండ్ చేశారు. అనంతరం తెలుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం 03-03-2024 న ఉదయం 9 10 ఆ ప్రాంతంలో మహిళా కాంగ్రెస్ నాయకులు షహీన్ కెవిఎస్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వెళ్ళగా డ్యూటీలో ఉన్న డాక్టర్ అయినా హసీనా నైటీలో ఉండి పేషెంట్లకు వైద్యం చేస్తుండగా ఆశ్చర్యానికి గురైన మహిళ నాయకురాలు మీరు డాక్టర్ ? అని అడగగా డాక్టర్ హసీనా అక్కడే ఉన్నటువంటి యాజమాన్యం శ్రీధర్ మరియు వారి సిబ్బంది మహిళా కాంగ్రెస్ నాయకురాలు షాహిన్ పై అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడుతూ ఆమె మొబైల్ లాక్కునే ప్రయత్నం చేసి దౌర్జన్యానికి పాల్పడడం చాలా దుర్మార్గకరమని , అయితే గతంలో కూడా ఈ కెవిఎస్ హాస్పిటల్ పై కేసులు ఉన్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం , మరి యాజమాన్యం మాకు ప్రభుత్వ అండ దండలు ఉన్నాయని డీఎంహెచ్ఓ కూడా తమకే మద్దతుగా ఉన్నారని బహిరంగంగా ప్రకటించుకుంటున్నప్పటికీ ఇది నిజమేనా అని ఆలోచనలో ప్రజలు ఉన్నారని వారిని ఏమి చేయలేరా అని చాలామంది అనుకుంటున్నారని అయితే వారిని ప్రశ్నిస్తున్నప్పటికీ వారు తిరిగి యాజమాన్యం ప్రశ్నించే వారిపైనే కేసులు నమోదు చేయడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఇప్పటికైనా డిఎంహెచ్వో స్పందించి డోన్ లోని కె వి ఎస్ హాస్పిటల్ పై సమగ్ర విచారణ జరిపి వారు చేస్తున్నటువంటి మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్లో నిబంధనలకు విరుద్ధంగా కాన్పులు చేస్తూ ఉన్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జయహో బీసీ మహాసభను జయప్రదం చేద్దాం : నాగేశ్వరరావు యాదవ్

### అనగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ : వై.నాగేశ్వరరావు యాదవ్



**డోన్, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్ పట్టంలో సాయి ఫంక్షన్ హాల్ నందు డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో డోన్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అతిథిగా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ కేశన్న గౌడ్, వెంకట రమణ ఆచారి, డోన్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, రైతు సంఘం అధ్యక్షుడు గోసాని పల్లె మల్లయ్య, డిష్ రఫీ, గురుస్వామి,కిరణ్ యాదవ్,సంజీవ,అశోక్,సందీప్, స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు అన్న నందమూరి తారక రామారావు కాలం నుండి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించింది బీసీల బీసీ కులాలలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ. ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి బీసీలను ఎదవనివ్వకుండా ఆనగ తొక్కుతున్నారు బీసీలపై ఆ భౌతిక ఆర్థిక దాడులు ఎక్కువైపోయాయి. బీసీల కోసం 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్లకు ఎలాంటి నిధులు విడుదల చేయకుండా కార్పొరేషన్ నిర్వీర్యపరిచారు కావున. ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదాం.తెలుగుదేశం పార్టీ అధిష్టానం తెలుగుదేశం పార్టీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ని నియమించడం జరిగినది. వారి గెలుపే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్ల కేఈ అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు డోన్ నియోజకవర్గంలో పనిచేస్తున్నారు. మొన్న ఏర్పాటుచేసిన ఆత్మీయ సభలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కి నీరాజనం పలికారు. ఈ ఆత్మీయ సభ జన సమూహాన్ని చూసి ఓర్వలేక బుగ్గన అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగినది. అయ్యా బుగ్గన ఒకసారి మీ సిద్ధం సభలను చూసుకోండి జనాలు లేక సిద్ధం సభలు విలవిలలాడుతున్నాయి. ఈ సిద్ధం సభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలను పోగేయడం కాదు. తెలుగుదేశం పార్టీ అభిమానంతో కోట్ల కేఈ కుటుంబాల అభిమానంతో అభిమానులు రావడం జరిగినది మీలాగా జనాలను మందు బిర్యాని ప్యాకెట్లకు తీసుకురాలేదు. స్వచ్ఛందంగా వారి మీద ఉన్న అభిమానంతో ఆత్మీయ సభకు జనాలు వచ్చారు. ఇది గుర్తుపెట్టుకోండి బుగ్గన. అధికారం ఎవరికి శాశ్వతం కాదు రాబోయేది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం డోన్ నియోజకవర్గం లో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం. ఈనెల 5వ తేదీన జరగబోయే జయహో బీసీ మహాసభకు తెలుగుదేశం పార్టీ పెద్దల ఆధ్వర్యంలో బీసీలు పెద్ద ఎత్తున డోన్ నియోజకవర్గం నుండి పాల్గొనబోతున్నాం. డోన్ నియోజకవర్గం అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ కోట్ల కేఈ కుటుంబాలే.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
సోమవారం । మార్చి । 04 । 2024



# సుబ్బారెడ్డి మీసాలు తిప్పడం దేనికి సూచన

**డోన్, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్ పట్టణంలో సాయి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర గొర్రెల పెంపకం దారుల చైర్మన్ వై నాగేశ్వర యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న, టిడిపి నాయకులు వలసల రామకృష్ణ, సంద్రపల్లే ఆచారి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి రెబల్ గా ఉన్న ధర్మవరం సుబ్బారెడ్డి శనివారం నిర్వహించిన సభకు కార్యకర్తలు రావడం లో ఏ గొప్ప లేదన్నారు ఎందుకంటే ఆయన టిడిపి ఇన్చార్జి అనే ఒక ఉద్దేశంతోనే కార్యకర్తలు సభకు వచ్చారని అయితే సభకు వెళుతున్న మార్గమధ్యంలో గాంధీ సర్కిల్ దగ్గర మీసాలు తిప్పడం అనేది దేనికి సూచన అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు సీటు ఇచ్చి నన్ను మోసం చేసి నా గొంతు కోశారని బాధపడుతూ చెబుతున్న సుబ్బారెడ్డి ఒకప్పుడు కెఈ ప్రభాకర్ డోన్ కి ఇన్చార్జిగా ఉన్నప్పుడు ఆయన స్థానాన్ని నువ్వు ఆక్రమించినప్పుడు ఆయన ఎక్కడ కూడా ఈ విధంగా అయినా బాధను చూపలేదు చంద్రబాబు నాయుడుని విమర్శించలేదన్నారు. అలాగే ఇద్దరు బీసీ నాయకులను అన్యాయంగా ధర్మవరం సుబ్బారెడ్డి ఇద్దరు బీసీ నాయకులను సస్పెండ్ చేయించినప్పుడు మేము ఎప్పుడూ కూడా పార్టీని దూషించలేదన్నారు. కోట్ల,కేఈ కుటుంబాలు డోన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయకపోతే నంద్యాల జిల్లా నుంచి బీసీ జనార్దన్ రెడ్డి మినిస్టర్ అయ్యే అవకాశం ఉందని బీసీ జనార్దన్ రెడ్డికి లేనిపోని ఆశలు కల్పిస్తూ మభ్యపెట్టడం మంచిది కాదన్నారు. 2004 కి ముందు సుబ్బారెడ్డి అంటే డోన్ నియోజకవర్గం లో ఎవరికీ తెలియనిది 2004 సుబ్బారెడ్డికి ఒక గుర్తింపును తెచ్చినది కోట్ల కుటుంబీకులే అటువంటి వారికి డోన్ నియోజకవర్గం అసెంబ్లీ సీటు పార్టీ వారు ఇచ్చినప్పుడు స్వాగతించక దానిని వ్యతిరేకించడం అనేది సరైనది కాదన్నారు. డోన్ నియోజకవర్గం తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థిగా నియమితులైన సందర్భంగా డోన్ లో ఏర్పాటుచేసిన సభకు విచ్చేసిన కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కేఈ కృష్ణమూర్తి, కెఈ ప్రభాకర్ ల ను కించపరుస్తూ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్థానికులు కాకుండా స్థానికేతరులు వచ్చారంటూ మాట్లాడడం తగదని మొదట మీ ముఖ్యమంత్రి చేస్తున్న సిద్ధం సభను జయప్రదం చేసుకోమన్నారు. చెరువులకు నీరు అందించడం కోసమని కోట్ల సుజాతమ్మ కేఈ కృష్ణమూర్తి కేఈ ప్రభాకర్లు వారి పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధమై ప్రభుత్వం ద్వారా నీరు తెప్పించారని అటువంటి వారిని అనడం సబబు కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నాయకుల మెప్పుకోసం ఎలా అంటే అలా మాట్లాడడం తగదని కొద్ది రోజుల్లో ప్రభుత్వం మారబోతుందని తరువాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందన్నారు. గతంలో కోట్ల కెఈ వారితో పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలన్నారు. ఈ రాక్షస ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలను అనగతొక్కున్నారని చంద్రబాబు వచ్చాక మరల బీసీలకు ప్రాణమస్తుందని ఈనెల 5వ తారీఖున జరిగే జయహో బీసీ సభను విజయవంతం చేస్తామన్నారు. డోన్ లో ప్రస్తుతం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అభివృద్ధి చేశారు అని కోట్ల కేఈ కుటుంబాలు డోన్ కి అభివృద్ధి చేయలేదు అనడం హాస్యాస్పదమని వారు అభివృద్ధి చేయక ఉంటే డోన్ కి ఇన్ని కార్యాలయాలు ఇన్ని రోడ్లు నీరు ఇవన్నీ వచ్చేవా అన్నారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి 2024లో గెలుపొందిన తరువాత ఇంతకు మూడింతలు అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు.



# ప్రభుత్వ ఆస్తి..ప్రజల ఆస్తిగా కాపాడండి

- **బాధ్యులపై పోలీస్ కేసు నమోదులో ఆలస్యం ఎందుకో**
- **సోషల్ మీడియా,పత్రికల్లో వచ్చేవరకు అధికారులకు తెలియకపోవడం దారుణం**
- **మున్సిపల్ ఆస్తి నీ కాపాడటానికి ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తా**
- **ఆస్తిని కాపాడటానికి ధర్నాలకు సిద్ధం...**
- **బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు**

**నంద్యాల, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల పట్టణం ఎస్బిఐ కాలనీ సమీపంలో మున్సిపల్ భూమి ప్రభుత్వ ఆస్తిగా,ప్రజల ఆస్తిగా కాపాడాలని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు డిమాండ్ చేశారు.నంద్యాలలో సంచలనంగా మారిన ఎస్బిఐ కాలనీ సమీపంలోని మున్సిపల్ స్థలం వద్దకు వెళ్ళి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన 50 కోట్లు విలువచేసే భూమిని కొందరు దొంగ పట్టాల ద్వారా అన్యాక్రాంతం, అక్రమంగా అనుభవించాలని చూస్తున్నారని సోషల్ మీడియా,పత్రికల్లో బహిర్గతం చేసే వరకు అధికారులకు తెలియకపోవడం దారుణమని అన్నారు. జనవరిలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన స్థలం అన్యాక్రాంతం పై నిజా,నిజాలు శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారని అన్నారు. మున్సిపాలిటీకి తెలిసి జరుగుతుందా, తెలియక జరుగుతుందా సమాచారం ఇవ్వాలని ప్రశ్నించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ విషయం పై గత నెలలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ లో స్థల వివాదంపై చైర్మెన్ మాబున్నిసా మాట్లాడుతూ పూర్తిగా నిజనిర్ధారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి కోర్టు ను ఆశ్రయించడంతో పాటు బాధ్యులపై పోలీస్ కేసు నమోదు చేస్తామని ఆస్తులు కాపాడుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కౌన్సిల్ లో చైర్మెన్, కమిషనర్ ఇచ్చిన హామీ 48 గంటలు గడిచినా పోలీస్ స్టేషన్ లో నేటి వరకు భాదితులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం లేదని నా దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ విషయంపై కమిషనర్ కు ఫోన్ చేసి అడిగినట్లు పేర్కొన్నారు. బాధితులతో అధికారులు, నేతలు కుమ్మక్కు అయ్యారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. బిజెపి పార్టీ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆస్థిని కాపాడుకునేందుకు ఉన్నత స్థాయి న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రజల ఆస్తిని కాపాడుకోవడానికి దర్నాలకైన సిద్ధం అన్నారు. మున్సిపల్ ఆస్థి అన్యాక్రాంతం అయితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధమన్నారు. మున్సిపల్ ఆస్థిని కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలన్నారు. మున్సిపల్ స్థలం పూర్తి వివరాలు 2313/1 సి పూర్తి విస్తీర్ణం 9.42 ఎకరాలు వుందన్నారు. వివాదం స్థలం 3.41 ఎకరాలు ఇరువురి మధ్య 1960 లో కోర్టు లో వివాదం నడుస్తుందని అన్నారు. అప్పటి భూసేకరణ అధికారులు 3.41 ఎకరాలు సేకరణ పరిహారం అమౌంట్ కోర్టులో డిపాజిట్ చేశారన్నారు. నాటి నుంచి నేటి వరకు ఆ స్థలం మున్సిపాలిటీ ఆధీనంలో వుందని అన్నారు. 2022 వ సంవత్సరం మార్చి 14 వా తేదీన జిపి ఏ రఫివుల్లా ఖాన్ (రాయలసీమ చాంద్) వైసిపి నాయకుడు పేరు మీద పెండింగ్ రిజిష్టర్ అయిందని పేర్కొన్నారు. అదే ఏడాది కోర్టు ఉత్తర్వులతో జూన్ 30 వా తేదీన పెండింగ్ రిజిష్టర్ కు నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాక్యుమెంట్ నెంబర్ ఇచ్చారని అన్నారు. నంద్యాల తహశీల్దార్ కార్యాలయంలో పాస్ బుక్కులకు దరకాస్తులు చేసుకోవడంతో ప్రభుత్వ భూమి కావడంతో అప్పటి తహశీల్దార్ రిజెక్ట్ చేశారన్నారు. తహశీల్దార్ పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదని రెండు కేసులు వేసినా కోర్టు రెండు కేసులు కొట్టి వేశారని పేర్కొన్నారు. రెండేళ్ల నుంచి నంద్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూమి సమస్య జరుగుతున్నా మున్సిపల్ అధికారులకు తెలియకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని అభిరుచి మదు ఆరోపించారు. గత ఏడాది 2023 వ సంవత్సరం డిసెంబర్ 20 తేదీన జిల్లా లోని బెతంచెర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జీపిఏ పొందిన రఫివుల్లా ఖాన్ నుంచి 8 మంది పేర్లతో మొత్తం 44 డాక్యుమెంట్స్ రిజిష్టర్ అయ్యాయని అన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు చీమ కుట్టి కుట్టనట్లుగా లేకపోవడంతో సోషల్ మీడియా ప్రతినిధి జరుగుతున్న దోపిడీని ముందస్తుగా హెచ్చరిస్తూ పూర్తి ఆధారాలు అడంగల్ తో సహా ఆధారాలు నిరూపించడం అధికారులు, నేతలు ఖంగు తిన్నారు అన్నారు. తప్పు ఎక్కడ జరిగింది, ఏ స్థాయిలో జరిగితే అధికార యంత్రాంగం ఏమి చేయాలో తెలియదా అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ లపై మున్సిపల్ కమిషనర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినా 50 గంటలు గడుస్తున్నా ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయక పోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి అన్నారు. 50 కోట్ల విలువైన మున్సిపల్ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అధికార పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు తెరవెనుక ఉండి నడిపిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అభిరుచి మదు ఆరోపించారు. వెనకుండి నడిపించే వ్యక్తులు ఎవరా అన్నది బయటికి రావాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ ఆస్తులు కాపాడుకోవడానికి ఎంతవరకైనా సిద్ధమని, బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మున్సిపల్ కార్యాలయం ముట్టడికి సిద్ధమని అన్నారు. ప్రజలు, ప్రజా సంఘాలు అందరూ కలిసి మున్సిపల్ ఆస్తి, మన ఆస్తి నీ కాపాడెంత వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలోని అన్ని శాఖల్లో అవినీతికి నిలయంగా మారిందని సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చేవరకు అధికారులకు తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. సోషల్ మీడియా సేకరించిన అడంగల్ ఆధారాలు కూడా ప్రజలు చూసి అర్థం చేసుకోండి. కోట్ల విలువైన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా అధికార పార్టీ నాయకులు నోరు మెదపకుండా ఉండడం విశేషం అన్నారు. మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకపోవడం ఇది కూడా అభివృద్ధి కదా అని అభిరుచి మదు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్ర శేఖర్, ఉపేంద్ర రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డిని సన్మానించిన తారకరామనగర్ యువకులు



**డోన్, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గ తెలుగు దేశం అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, ఆయన కుమారుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి లను డోన్ పట్టణం తారకరామనగర్ కాలానికి చెందిన ఇ.హరీష్ గౌడ్, కూమర్ గౌడ్, అబ్దుల్, కాశిం,రజాక్, రహీమ్ భాషా,నభిరసూల్,మాబాష,వెంకట్,చరణ్, మరి కొంత మంది యువకులు కలిసి పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. అనంతరం ఇ.హరీష్ గౌడ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం మేమంతా కృషి చేస్తామని అందులో భాగంగా ఈరోజు డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండి



**నంద్యాల/ రుద్రవరం, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రతి5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళ తెలిపారు. ఆదివారం ఆయా అంగన్వాడీ సెంటర్ మరియు ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భం అంగన్వాడీ మరియు ఆశ కార్యకర్తలు మరియు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ప్రతి చిన్నారికి పోలిచుక్కలు వేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో లేని సమాజాన్నీ నిర్మిద్దాం

**రెండు పోలియో చుక్కలతో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి.**
**వేముల సాంబయ్య గౌడ్**

**నర్సంపేట, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల (బొంద బడి) లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని 22వ డివిజన్ కౌన్సిలర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ మూడు నెలల వయసు నుండి ఐదు సంవత్సరాల లోపు గల పిల్లలు కు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని పోలియో లేని సమాజాన్ని నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క బాధ్యతగా గతంలో ఈ దేశంలో రాష్ట్రంలో పోలియో నివారణకై మందులు కనిపెట్టి పోలియో లేని సమాజాన్ని దాదాపుగా నిర్మించామే నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వడ్లకొండ సరిత, గోల్కొండ జయ, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఉత్తంకుమార్ 22వ డివిజన్ అధ్యక్షులు కోయా శ్రీనివాస్ యూత్ నాయకులు జిజుల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## పోలియో నిర్మూలన మన అందరి బాధ్యత



- **నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు**

**బూర్గంపాడు, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పైల్స్ ఫోలియో కా ర్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామం లోని అంగన్ వాడి కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బూర్గంపాడు మండల జడ్పిటిసి ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ పోలియో మహమ్మారిని అంతమందించేందుకు ఆరోగ్యశాఖ ద్వారా ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టింద అన్నారు , పిల్లలు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో కీలకమన్నారు పోలియోను శాశ్వతంగా నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తామన్నారు, పోలియో నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖకు సహకారం అందిస్తూ ఈ మూడు రోజులపాటు ప్రచారం చేసి 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు పోలియో చుక్కలు వేయడానికి మండల వ్యాప్తంగా ప్రత్యేక కేంద్రాలను ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసింది అన్నారు తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా కేంద్రాల వద్దకు వెళ్లి పిల్లల్ని తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ సాహితి, సిడిపిఓ ప్రమీల, సిహెచ్ఓ సోమ్లా, డి పి యం శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మార్చి, 03 (పీపుల్స్ మోటివేషన్):-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని శివలింగాపురం గ్రామంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా ఈ పోలియో చుక్కలు వేపించాలని పిల్లల తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమం 0-5 సంవత్సరాల లోపు పిల్లలకి ఈ పల్స్ పోలియో చుక్కలు వేస్తారని, కావున ప్రతి ఒక్కరూ సహకరించి పోలియో రహిత దేశంగా మారడానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీఓ. హాస్పిటల్ డాక్టర్స్ %ు% యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నుతన ఏసై నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నారావుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, తిమ్మరహన్ పహాడ్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు జయారాజ్ పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం మెండె (అల్లాడి) రమాదేవి





**నెక్కొండ (పీపుల్స్ మోటివేషన్) :**

మట్టిలో మాణిక్యాలు అప్పుడప్పుడు మనకు తారసపడుతుంటాయి, అందులో భాగంగా తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయడంతో ఇన్ని రోజులు ఇన్ని సంవత్సరాలు నిరుద్యోగులు వాళ్ళ ప్రతిభను ఒక్కసారిగా బయట పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, మండలంలో చాలామంది ఒక్కొక్కరు రెండు నుంచి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించారు. వాళ్ళ ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో మట్టిలో మాణిక్యంలాగా మెండే రమాదేవి, టిజిటి, పిజిటి, జూనియర్ లెక్చరర్ మ్యాథ్స్ సాధించారు. పిజిటిలో రాష్ట్రవ్యాప్తంగా 97వ ర్యాంక్ ,జనరల్ లెక్చరర్ గా రాష్ట్రవ్యాప్తంగా 152 వ ర్యాంకు సాధించారు. రమాదేవి తండ్రి మెండే.వెంకట మల్లు తల్లి రాజ్యలక్ష్మి, రమాదేవి తన చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు తండ్రి వెంకటమల్లు మృతి చెందడంతో రమాదేవి తల్లి రాజ్యలక్ష్మి, రమాదేవి ఇద్దరు సోదరులైన రమేష్, రాములు. తండ్రి లేకున్నా కూలి చేసి వారిని పెద్దవాళ్లను చేసింది. వారి స్థాయికి తగ్గట్టుగా వారు విద్యా బుద్ధులు నేర్చుకున్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అనే ధృవ సంకల్పంతో రమాదేవి ఎంతో కష్టపడి తన ప్రతిభను విద్యాభ్యాసంలోనే కనపరచుతు వచ్చారు. తల్లి సోదరులు చెన్నారావుపేట మండలం కి చెందిన అల్లాడి వెంకట మల్లు వీరభద్రమ్మ ల కుమారుడు అల్లాడి సంపత్ తో వివాహం జరిపారు. రమాదేవికి, తన్వి శ్రీ అనే 10 సంవత్సరాల కూతురు ఉంది .భర్త సంపత్ అత్త మామ వెంకట మల్లు, వీరభద్రమ్మ, ప్రోత్సాహంతో వివాహ అనంతరం పోటీపరీక్షలకు సిద్ధపడి నూతన ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలో మూడు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో తన పుట్టిన గ్రామం పనికరతో పాటు అత్తగారి గ్రామమైన చెన్నారావుపేట మండల కేంద్రంలో పలు వర్గాల ప్రజలు ప్రజాప్రతినిధులు రమాదేవిని అభినందించారు. ముదిరాజ్ కులానికి చెందిన రమాదేవిని నెక్కొండ మండల ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుక సోమయ్య ,తోట సాంబయ్య లతో పాటు పలువురు అభినందించారు. అయితే రమాదేవి మాట్లాడుతూ ఆర్థికంగా ఎంత స్థితిలో ఉన్న సరస్వతి కటాక్షం విద్యను నమ్ముకుంటే ఎవరైనా ఏదైనా సాధించవచ్చు అని అందుకు ఉదాహరణ తన జీవితమే నని అన్నారు. తన ఈ విజయానికి భర్త సంపత్ ,అత్తమామలు, తల్లి, సోదరుల, ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చానని ఆమె అన్నారు. తాను మాత్రం జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని ఎంపిక చేసుకున్నానని రమాదేవి తెలిపారు.

# డోన్ నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశాం - ఆర్థిక మంత్రి బుగ్గన

- **నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రహదారులను ఏర్పాటు చేశాం**
- **నియోజక వర్గ అభివృద్ధి ప్రజా విజయం**

**బేతంచర్ల, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజా విజయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా నియోజకవర్గంలోని పూర్తి మారుమూల గ్రామాలకు కూడా రహదారులను నిర్మించిన ఘనత వైసీపీ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశామని గత 40 ఏళ్లలో ఎంతోమంది రాజకీయ ప్రముఖులు పాలించినప్పటికీ ఎవరు చేయలేని అభివృద్ధి వైసిపి పాలనలో సాధ్యమైందని అన్నారు ఆదివారం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు ఏర్పాటుచేసిన రహదారులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రూ. 62 కోట్ల కీలక అభివృద్ధి పనులను ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ప్రారంభం చేశారు. ముందుగా బేతంచెర్ల పట్టణంలోని చౌడేశ్వరి దేవి ఆలయాన్ని సందర్శించడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బేతంచర్ల పట్టణం నుంచి కొలుములపల్లె, ముద్దవరం, ఎం. పెండేకల్లు గ్రామాల మీదుగా



రామళ్లకోట వరకు రూ. 41.94 కోట్లతో 23 కి.మీ దూరం నిర్మించిన డబుల్ రోడ్డును ప్రారంభించారు. మరియు వీరాయిపల్లె గ్రామానికి రూ. 2.35 కోట్లతో 2.45 కి.మీ మేర నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం, అనంతరం అదే గ్రామానికి చెందిన 17 ఏళ్ళ అనిత అనే మానసిక దివ్యాంగురాలిని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి బుగ్గన హామీ ఇచ్చిపింఛన్ తో పాటు అనిత తల్లి శ్రీదేవికి ఇంటి పట్టా మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.మద్రికుంట గ్రామానికి రూ. 80 లక్షలతో నిర్మించిన అప్రోచ్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ప్రముఖ క్షేత్రమైన శ్రీ పాలుట్ల రంగస్వామి ఆలయనికి గూటుపల్లె గ్రామం నుండి రూ. 6.50 కోట్లతో 6 కి.మీ మేర రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రా గుడి ప్రాంగణంలో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రూ 6 కోట్లతో మంత్రి బుగ్గన భూమిపూజ , శైవ క్షేత్రమైన




ముచ్చట్ల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి గోపురం, ఫ్లోరింగ్, కాలక్షేప మండపం,దేవతా కల్యాణ మండపం, తేరు పనరుద్ధరణ అభివృద్ధి పనులకు రూ. 1.90 కోట్లతో ఆర్థిక మంత్రి భూమిపూజ చేశారు. అదేవిధంగా కనుమకింది కొట్టాల - బనగానపల్లె మండలంలోని రామకృష్ణాపురం వరకూ..కేకే కొట్టాల గ్రామం నుంచి బిలసర్గం గుహల వరకు రూ. 9.35 కోట్లతో పూర్తైన రహదారి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ రామచంద్రుడు, బేతంచెర్ల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, వాల్మీకి సంస్థ డైరెక్టర్ మురళీకృష్ణ, డోన్ ఆర్డీవో మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు కుంచ మురళీధర్ రెడ్డి,బుగ్గన కుమార్ రెడ్డి, కాంతారెడ్డి, ముచ్చు పరమేష్, వెంకీ రెడ్డి, సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోమూత్రంతో క్యాన్సర్‌ను నివారించవచ్చా..!!




మన పూర్వీకుల సైతం ఎక్కువగా పలు రకాల పద్ధతులను పాటించేవారు. ముఖ్యంగా గోమాతను దేవతగా పూజించేవారు.గోమూత్రంని కూడా ప్రతివారం ఇంటి లోపల బయట చల్లుతూ కాస్త తీసుకుంటూ సేవించేవారు.అయితే ఆరోగ్య నిపుణులు కూడా గోమూత్రం తాగడం అనేది చాలా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని తెలియజేస్తున్నారు. ఆవు మూత్రం ద్వారా క్యాన్సర్ ను సైతం దూరం చేస్తుందని చాలా మంది నిపుణులు తెలియజేస్తూ ఉన్నారు.. మరి నిజంగానే గోమూత్రం రోగాలను స్వయం నయం చేస్తుందా దీని వెనుక ఉన్న సైన్స్ ఏంటనే విషయాలను తెలుసుకుందాం. కొంతమంది పరిశోధకులు తెలిపిన ప్రకారం ఆవు మూత్రంతో క్యాన్సర్ ను నయం చేయడం సాధ్యం కాదట కానీ గోమూత్రం తాగే వారు క్యాన్సర్ లాంటి వ్యాధి నుంచి కూడా బయటపడిన వారిని ఇంతవరకు చూడలేదని ఆవు మూత్రంలో క్యాన్సర్ను నిర్మూలించే మూలకం అసలు లేదని నిపుణులు తెలుపుతున్నారు. ఆవు మూత్రంలో 95% నీటిలో పొటాషియం ఫాస్పరస్ సోడియం ఇతరత్న ఖనిజాలు ఉన్నాయని తెలుపుతున్నారు. ఇందులో ఏవి కూడా క్యాన్సర్ని నిరోధించే కారకాలు కావని కూడా తెలియజేశారు. పంటలను సారవంతంగా చేసేందుకు పొలాల్లో ఎక్కువగా గోమూత్రాన్ని ఉపయోగిస్తూ ఉంటారు ఆయుర్వేదం ప్రకారం గోమూత్రంలో ఉబకాయాన్ని తగ్గించే పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీనివల్ల బరువు కూడా తగ్గుతారట ఆవు మూత్రం జీర్ణ వ్యవస్థను సైతం మెరుగుపరిచేలా చేస్తుంది..అలాగే ఆవు మూత్రాన్ని చర్మ సంరక్షణకు కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మొటిమలు ఉన్నవారు ఆవు మూత్రంతో ముఖాన్ని శుభ్రం చేసుకున్నట్లు అయితే కొద్ది రోజులకే తగ్గిపోతాయట.. ఇవే కాకుండా గజ్జి తామర వంటి చర్మ వ్యాధులను సైతం నయం చేయడానికి ఈ గోమూత్రాన్ని సైతం ఉపయోగిస్తారని నిపుణులు తెలియజేస్తున్నారు. ఆవు తాజా మూత్రంలో దాదాపుగా 14 రకాల బ్యాక్టీరియాలు సైతం ఉంటాయని తెలియజేస్తున్నారు.. ఏది ఏమైనా ఆవు గోమూత్రం తాగడం మంచిదే నట..

# శీఘ్రంగా సిద్ధినిచ్చే పంచ వక్త్ర హనుమాన్ మంత్రం!



ఒకానొక రోజు పరాశర మహర్షిని మైత్రేయుడు ఇలా ప్రశ్నించాడు. 'కలికాలంలో దు:ఖాలను దూరం చేసేది, దారిద్ర్యాన్ని పోగొట్టేది, వ్యాధుల నుండి రక్షించేది, సర్వదా విజయాలను చేకూర్చేది అయిన మంత్రం ఏదైనా వుంటే తెలియజేయండి.' దానికి ఆ మహర్షి సంతోషించి 'మైత్రేయా! మంచి ప్రశ్న వేశా వు. నీ ద్వారా లోకానికి ఉపయోగ కరమైన మంత్రాన్ని చెప్తాను విను. అది సకల వేదశాస్త్ర, పురాణాదుల సారమే. సత్వరం ఫలితాన్నిచ్చేది ఈ మంత్రం. నేను ఒకసారి సరయు నది దగ్గర వుండగా, నా తండ్రి వసిష్ట డు నాకు వెంటనే ఫలితం ఇచ్చే మంత్రాన్ని ఉపదేశించాడు. శివ, వైష్ణవ, శాక్తేయ, గాణాపత్య మంత్రాలు వెంటనే సత్ఫలితాలను ఇవ్వవు. వెంటనే ఫలితమిచ్చే మంత్రాలలో లక్ష్మీనారాయణ విద్య, భవానీ శంకర విద్య, సీతారామ మహా విద్య, హనుమన్మహా విద్య చాలా ముఖ్యమైనవి. వీటి తరువాత నృసింహ విద్య, బ్రహ్మాస్త్ర విద్య, అస్త్రార్ణ మారుతీ విద్య. ఎని మిదవది సామ్రాజ్యలక్ష్మీ విద్య, తొమ్మిది మహా గణపతి విద్య, పది సౌర విద్య, పదకొండవది దక్షిణ కాళీ విద్య. పన్నెండవ విద్య చింతామణి విద్య. వీటినే ద్వాదశ విద్యలు అంటారు. వీటిలో దక్షిణ కాళికా విద్య ఒక్క రాత్రిలో ఏ ఆచా రమూ పాటించకపోయినా ఫలితాన్ని ఇస్తుంది. అస్త్రార్ణ మారుతీ విద్య ఇంకా తక్కువ సమయంలో ఫలితం చేకూరు స్తుంది. ఇందులో అనులోమ, ప్రతిలోమంగా యాభై వర్ణా లు వుంటాయి. బాగా జపిస్తే బ్రహ్మాస్త్ర విద్య మంచి ఫలితా న్నే ఇస్తుంది. నృసింహ విద్య ఇంతకంటే తక్కువ కాలంలో ఫలిస్తుంది. వీటి అన్నిటికంటే గురువు ద్వారా పొందిన "పంచ వక్త్ర హనుమా న్ మంత్రం" శీఘ్రంగా సిద్ధి నిస్తుంది.ఈ జప మహాత్మ్యం వల్లనే అగస్త్యుడు సప్త సముద్రాల నీటిని పుడిసిలిలో పట్టి తాగ గలిగాడు. అర్జునికి, భీమునికి శత్రువులను జయించే శక్తి దీనివల్లే కలిగింది. విభీషణుడు ఈ మంత్రం వల్లే శాశ్వత సంపదను శ్రీ రామానుగ్రహంతో పొందాడు. హనుమాన్ మంత్రం చేత జయం, గౌరవం, రాజ్యం, జన వశ్యం, అచంచల భాగ్యం కలుగుతాయి. ధర్మార్థ, కామ మోక్షాలు, ఆపదలను పోగొట్టుకోవటం, శత్రు జయం, నిగ్ర హానుగ్రహశక్తి దీనివల్ల సాధ్యమవుతుంది. వాక్శుద్ధి, పుత్ర సంతానం, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. అయితే గురు ముఖ తా ఈ మంత్రాన్ని ఉపదేశం పొంది, గురువును సంతృప్తి పరిచి ధ్యానిస్తే గొప్ప ఫలితం వుంటుంది. పరిశుద్ధమైన మనసుతో నూట ఎనిమిదిసార్లు మంత్రాన్ని జపించాలి.

# అస్సాంలోని అత్యంత పొడవైన వంతెన



ఆసియాలోనే అత్యంత పొడవైన వంతెన మన భారతదేశంలోనే ఉందని అతి కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఈ వంతెన అస్సాం మరియు అరుణాచల్ ప్రదేశ్ రెండు రాష్ట్రాలను కలుపుతూ ఉంటుంది. ఈ వంతెన పొడవు 9.15 కిలోమీటర్లు కాగా, 182 స్తంభాలపై ఈ వంతెన ఉంటుంది. ఇది భారతదేశంలోనే కాదు ఆసియాలోనే అతి పొడవైన వంతెనగా పేరుగాంచింది. ఈ వంతెన తూర్పు భారతదేశంలో ఉంది. ఈ వంతెనను ధోలా సదియా లేదా భూపేన్ హజారికా సేతు అంటారు. భారతదేశంలో నీటిపై నిర్మించిన అతి పొడవైన వంతెనగా అసోంలోని భూపేన్ హజారికా సేతు పేరుగాంచింది. అస్సాం- అరుణాచల్‌ప్రదేశ్‌లను అనుసంధానిస్తున్న ఈ వంతెన పొడవు సుమారు 9.15 కిలోమీటర్లు ఉంటుంది. ఈ వంతెనను రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మాత్రమే కాకుండా దేశ రక్షణలో కీలకమైన సేవలందించేందుకు కూడా నిర్మించారు. ఈ వంతెన 60 టన్నుల బరువు ఉండే భారీ యుద్ధ ట్యాంకులను సైతం తట్టుకునేంత పటిష్టంగా ఉంటుంది. ఇది బాంద్రా వర్లీ సీ లింక్ కంటే 30 శాతం ఎక్కువ. అంతేకాదు, వంతెన ప్రపంచంలోని పొడవైన వంతెనల జాబితాలో కూడా చేర్చబడింది. ఇక, మార్గం ద్వారా, అయితే, ప్రపంచంలోని పొడవైన వంతెన చైనాలో ఉన్న డాన్యాంగ్-కున్షాన్ గ్రాండ్ బ్రిడ్జ్.

**దోలా సాదియా వంతెనగా పిలుస్తారు..**


ఈ వంతెనను పూర్తిగా స్తంభాలపై నిర్మించారు. 'భూపేన్ హజారికా సేతు' అస్సాంలోని ఉత్తర ప్రాంతాన్ని అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతాన్ని కలుపుతుంది. ఇది తిన్‌సుకియా జిల్లాలో దక్షిణాన ఉన్న ధౌలా నుంచి ఉత్తరాన ఉన్న సాదియా గ్రామాన్ని కలుపుతూ బ్రహ్మపుత్ర ఉపనది లోహిత్‌పై నిర్మించడంతో దీనిని ధౌలా సాదియా వంతెన అని పిలుస్తుంటారు. టిబెట్‌లో పుట్టి అరుణాచల్‌లో అడుగుపెట్టే లోహిత్ నది అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిలో కలుస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ప్రకృతి అందాలను వీక్షించాలనుకునే పర్యాటకులు ఈ వంతెన మీదుగా ప్రయాణం చేయొచ్చు. కోర్కెలు తీర్చే బెల్ టెంపుల్... అస్సాంలోని తిన్‌సుకియా జిల్లాలోనూ పలు పర్యాటక విశేషాలు దాగి ఉన్నాయి. తిన్‌సుకియాకి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెల్ టెంపుల్ ఎంతగానో ప్రసిద్ధి చెందింది. ఈ బెల్ టెంపుల్‌లో శివుడికి ఒక గంట బహూకరిస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయన్నది ఇక్కడికి వచ్చే భక్తుల నమ్మకం. ఈ ఆలయ ప్రాంగణంలో ఒక పెద్ద మర్రి చెట్టు ఉంటుంది. ఆ మర్రి చెట్టుకు ఒక గంటను కట్టి కోర్కెలు విన్నవించుకుంటే అవి తీరుతాయని ఇక్కడివారు చెబుతున్నారు. అలా, ఈ ఆలయానికి బెల్ టెంపుల్ అనే పేరు వచ్చింది.

# అంత్యక్రియలు అయిపోయిన తర్వాత వెనక్కి తిరిగి చూడకూడదా..?



మామూలుగా అంత్యక్రియలకు, దహన సంస్కారాలకు హాజరైన తర్వాత లేదా అంత్యక్రియలు చేసిన తర్వాత చేయవలసిన విధులు, చేయకూడని పనులు చాలా ఉన్నాయి. ఎందుకంటే ఒక వ్యక్తి అంతిమ సంస్కారాలు, అన్ని ఆచారాలు ముగిసిన తర్వాత ఆత్మ బయలుదేరి దైవంలో కలిసి పోతుంది. తద్వారా ఆ జీవికి ప్రపంచంతో ఉన్న అన్ని సంబంధాలు తొలగిపోతాయి. అంత్యక్రియలు, దహన సంస్కారాలకు సంబంధించిన ఈ నియమాలు ఎందుకు రూపొందించారు. ఈ నిబంధనల వెనుక ఏదైనా మత విశ్వాసం లేదా ఏదైనా శాస్త్రీయ కోణం ఉందా? ఈ విషయాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. దహన సంస్కారాలకు వెళ్లినప్పుడు ఎక్కువగా తెల్లని దుస్తులు ధరిస్తూ ఉంటారు. అయితే ఇలా ధరించడం వెనుక ప్రత్యేక కారణం ఉంది. నిజానికి, తెలుపు రంగు స్వచ్ఛతకు చిహ్నంగా పరిగణిస్తారు. ఇది శాంతిని, పరిశుభ్రతను సూచిస్తుంది. ఈ రంగు ప్రతికూల శక్తులను దూరంగా ఉంచుతుంది, సానుకూల శక్తి ప్రకాశాన్ని బలపరుస్తుంది. ఒకరి దహన సంస్కారాలకు హాజరయ్యేందుకు ప్రజలు శ్మశానవాటికకు వెళ్లినప్పుడు, అక్కడ ఉన్న ప్రతికూల శక్తులు వారికి దూరంగా ఉండేందుకు తెల్లని దుస్తులు ధరిస్తారు. అలాగే అంతిమ సంస్కారాలు, ఆత్మ మరణానంతర జీవితం గురించి గరుడ పురాణంలో వివరణాత్మక వర్ణన ఉంది. ఈ పురాణం ప్రకారం, ఒక వ్యక్తి అంత్యక్రియల నుంచి తిరిగి వస్తున్నప్పుడు పొరపాటున కూడా వెనక్కి తిరిగి చూడకూడదు. ఇలా చేయడం ద్వారా, మరణించిన వ్యక్తి ఆత్మ చూసేవారితో ప్రేమలో పడుతుంది. తన నిష్క్రమణ కారణంగా ఆ వ్యక్తి మాత్రమే విచారంగా ఉన్నాడని ఆత్మ భావిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఆ ఆత్మ శాంతిని పొందదు, ఆ వ్యక్తితో అనుబంధాన్ని పెంచుకుంటుంది. ఆ ఆత్మ ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటుంది. అదేవిధంగా ఒక వ్యక్తి అంత్యక్రియలు లేదా దహన సంస్కారాలకు హాజరైన తర్వాత తిరిగి వచ్చిన వెంటనే స్నానం చేయాలి.

## శ్రీరంగాపూర్ మండలంలో పోలియో చుక్కలు కార్యక్రమం



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలో ఈరోజు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోప్పరి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోఫిక్, రాఘవేందర్, లాలు, మల్లయ్య, బాలరాజు, ఆశ వర్కర్లు తదితురులు పాల్గొనడం జరిగినది.

## మేఘన్న చేయూత



శ్రీరంగాపురం మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామానికి చెందిన అంకె చెన్నమ్మ భర్త నరసింహ నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మరియు రెడ్డిచర్ల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో... శ్రీరంగాపూర్ మండల బిసి సెల్ అధ్యక్షులు రాజా గౌడ్ మరియు శ్రీరంగాపూర్ సింగల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి చేతుల మీదుగా 5000/- వేల రూపాయలు మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గారు, శ్రీరంగాపూర్ మండలం సింగల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జమ్మన్నగారి ఆశన్న, తాటిపాముల గ్రామ అధ్యక్షుడు అంకె కురుమన్న యువ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

## పల్స్ పోలియో ప్రోగ్రాంలో పాల్గొన్న హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్



**పెబ్బేరు, మార్చి 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు పట్టణంలోని పి హెచ్ సి ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ మరియు 9వ వార్డ్ పల్స్ పోలియో కేంద్రములో (జీరో) సంవత్సరాల నుండి 5 సంవత్సరముల పిల్లలకు, పోలియో చుక్కల ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేపించాలని రెండు చుక్కలు వారి భవిష్యత్తు పోలియో రాకుండా నిరోధిస్తుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఏఎన్ఎం వెంకటమ్మ, శారద నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆశ కార్యకర్తలు గోవిందమ్మ, సుల్తాన్, చెన్నమ్మ,సరళ, ఇందిరమ్మ, మరియు అంగన్వాడీ టీచర్ ఉమ మహేశ్వరి, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.